ప్రజాశక్తి
బుధవారం 14 ఆగస్టు 2024
5
శ్రీ సత్యసాయి

విద్యార్థి దశలోనే దేశభక్తిని పెంచుకోవాలి

జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

ప్రజాశక్తి-అనంతపురం అర్బన్

విద్యార్థి దశ నుంచే దేశభక్తిని పెంపొందించుకోవాలని జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పిలుపునిచ్చారు. 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. విజేతలకు మంగళవారం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కార్యాలయంలో బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. అలాగే సాంస్కృతిక, సమాజసేవ, క్రీడల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి.నందిత, సభ్యులు ఎస్.చాందిని, ఈరమ్మ, ప్రసిల్లా, ఎస్.రాజా, ధోనీ, తదితరులు పాల్గొన్నారు.

తుంగభద్రకు తరలిన నేతలు

◆ కర్నాటక ముఖ్యమంత్రితోపాటు రాష్ట్ర మంత్రుల సందర్శన ◆ వడివడిగా మరమ్మతులు పూర్తి చేస్తామని ప్రకటన

తుంగభద్ర డ్యాంను పరిశీలిస్తున్న రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు

డ్యాం మరమ్మతులపై వివరాలను వెల్లడిస్తున్న కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లాకు ప్రధాన జలవనరుగా ఉన్న తుంగభద్ర డ్యామ్ గేటు కొట్టుకుపోవడంపై కర్నాటక, ఇటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు కదిలాయి. కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మంగళవారం నాడు తుంగభద్ర డ్యామ్‌ను సందర్శించారు. అదే సమయంలో రాష్ట్ర మంత్రులు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌లతోపాటు, కర్నాటక మంత్రులు, రాయదుర్గం, గుంతకల్లు, డోన్ ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, గుమ్మనూరు జయరాం, కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర, జిల్లా స్థాయి జలవనరుల అధికారులు తుంగభద్ర డ్యామ్‌ను సందర్శించారు. డ్యామ్ గేటు కొట్టుకుపోవడంతోపాటు నివారణకు తక్షణం తీసుకోవాల్సిన చర్యలపైనా సమీక్ష జరిపారు. నీళ్ల పూర్తిగా పోకముందే వెంటనే గేటు ఏర్పాటు పనులు చేపట్టే విధంగా చర్యలు చేపట్టనున్నట్టు ఇంజినీరింగు నిపుణులు కన్నయ్య నాయుడు తెలిపారు. ఆ ప్రక్రియ విజయవంతం కావాలని అందరూ కోరుకోవాలని అక్కడికొచ్చిన నేతలు తెలిపారు.

నేటి నుంచి గేటు నిర్మాణ పనులు ప్రారంభం

కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

బుధవారం నుంచి గేటు నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయి. నాలుగైదు రోజుల్లో కొత్త గేటు ఏర్పాటు పూర్తవ్వొచ్చని అంచనా వేసస్తున్నాం. నీరు పోయినా ఒక పంటకు ఇబ్బంది ఉండదు. రెండో పంట గురించి ఇప్పుడే చెప్పలేం. గేటు ఏర్పాటు తరువాత వర్షాలొస్తే సానుకూలంగా ఉంటుంది. డ్యామ్ నిర్మాణం జరిగినప్పటి నుంచి ఇప్పటి వరకు 70 ఏళ్ల చరిత్రలో ఎప్పుడూ ఇటువంటి ఘటన చోటు చేసుకోలేదు. ఇంజినీరింగ్ నిపుణుల అంచనా ప్రకారం ప్రతి 50 సంవత్సరాలకు ఒకసారి గేట్లు మార్పులు చేయాల్సి ఉంది. ఇక్కడ అది జరగలేదని భావిస్తున్నాం. ఇకపై వారు చెప్పినట్టు చర్యలు తీసుకుంటాం. రిజర్వాయర్ సమస్యను రాజకీయం చేయవద్దు. వెంటనే నష్ట నివారణ చర్యలు చేపడుతున్నాం.

ఇంజినీర్ల ప్రయత్నాలు ఫలించాలి

పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ మంత్రి

డ్యామ్‌లో నీళ్ల ఉండగానే గేటు ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. ఇది విజయవంత మవుతే ఇంజనీరింగు అద్భుత మవుతుంది. దేశమంతా దీని వైపు చూస్తోంది. నీటి ప్రవాహంలోనే గేట్లు అమర్చడం కష్ట తరమైన పనే. అయినా ఇంజనీర్లు సాధ్యం చేస్తామని చెబుతు న్నారు. ప్రయ త్నాముా చేస్తున్నారు. ఇందుకు అవసరమైన సహాయ, సహకారాలు ఆంధ్రప్రదేశ్, కర్నాటక ప్రభుత్వాలు చేస్తున్నాయి. ఇంజనీర్ల ప్రయత్నాలు ఫలించాలని అందరూ కోరుకోవాలి.

గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు

నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖ మంత్రి

ఇంజినీరింగ్ నిపుణులు నీళ్ల ఉండగానే గేట్లు అమర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పోలవరం గేట్లు అమరుస్తున్న ఇంజనీరు కన్నయ్య నాయుడు కూడా ఇక్కడే ఉన్నారు. ఆయన నేతృత్వంలో ఈ పనులు నడుస్తున్నాయి. 1625 అడుగుల వద్దనే గేట్లు అమర్చే ప్రయత్నం జరుగుతోంది. మొత్తం రాతి కట్టడం కాబట్టి స్టాప్‌లాగ్ ఏర్పాటు కష్టతరమైనదే. అయితే నేరుగా గేట్లు ఏర్పాటు జరుగుతోంది.

ధర్మవరం కళాకారులకు అవార్డులు

ధర్మవరం టౌన్ : ధర్మవరం పట్టణానికి చెందిన లలిత నాట్యకళానికేతన్ కళాకారులు వారణాసిలో శివగంగ, అయోధ్యలో బాలరామయ్య అవార్డులు అందుకున్నట్లు నాట్యగురువులు బాబు, బాలాజీ తెలిపారు. ఆదివారం వారణాసిలోని ఆంధ్రభవన్లో, సోమవారం ఆయోధ్యలోలోని వైదేహిమందీరి వాగ్దేవి వారు నిర్వహించిన నృత్యోత్సవాలలలో ధర్మవరం లలిత నాట్యకళానికేతన్ గురువులు బాబుబాలాజీ, కమల బాలాజీ, రామలాలిత్యలతో పాటు 27 మంది కళాకారులు నాట్యంలో ప్రతిభ కనబరిచారు. దీంతో వారణాసిలో శివగంగ అవార్డును శ్రీవాత్సవ, అయోధ్యలో వల్లభ స్వామీజీ చేతులమీదుగా బాలరామయ్య అవార్డులు అందుకున్నట్లు గురువులు తెలిపారు.

అవార్డు అందుకున్న ధర్మవరం నాట్యకళాకారులు

హిందూపురం పట్టుగూళ్ల మార్కెట్‌లో వర్షం నీటిలో తేలుతున్న పట్టుగూళ్లు

తడసి ముద్దయిన పట్టు గూళ్లను చూపిస్తున్న పట్టు రైతులు

ప్రభుత్వాల నిర్లక్ష్యం.. రైతులకు నష్టం..!

◆ జలమయం అయిన 'పురం' పట్టుగూళ్ల మార్కెట్
◆ తడిసిపోయిన 2 క్వింటాళ్ల గూళ్లు
◆ వర్షం వచ్చిన ప్రతిసారీ ఇదే పరిస్థితి

ప్రజాశక్తి-హిందూపురం

ప్రభుత్వాల నిర్లక్ష్యం రైతులకు నష్టంగా మారుతోంది. రెక్కలు ముక్కలు చేసుకుని సాగు చేసిన పంటను అమ్మేందుకు మార్కెట్‌కు తీసుకుని వస్తే అక్కడ సరైన వసతులు లేక పంట మొత్తం నీటిలో తడిసి పోయిన పరిస్థితి నెలకొంది. హిందూపురం పట్టుగూళ్ల మార్కెట్‌లో వర్షం వచ్చిన ప్రతి సారీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇవి. తాజాగా సోమవారం రాత్రి కురిసిన వర్షానికి పెద్ద మొత్తంలో పట్టుగూళ్లు మార్కెట్లో తడిసి ముద్దయ్యాయి. దీంతో రైతులు కన్నీళు పెట్టుకున్నారు. ఆరుగాళం శ్రమించి సాగు చేసి, అమ్మేందుకు తీసుకుని వచ్చిన పంట ఇలా నాశనం అయ్యిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు మారినా... అధికారులు ఎంతమంది వచ్చినా పట్టుగుళ్ల మార్కెట్ అభివృద్ధి జరగడం లేదు.

నీటిలో మునిగిన పట్టు గూళ్లను ఎత్తుకుంటున్న రైతు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో వేరుశనగ తర్వాత ఎక్కువ మంది రైతులు పట్టును పండిస్తున్నారు. పండించిన పంటను ఇతర ప్రాంతాలకు వెళ్లి విక్రయించాల్సి ఉండడంతో రైతుల కోరికతో గత 45 సంవత్సరాల క్రితం హిందూపురంలో పట్టు గూళ్ల మార్కెట్ ను ఏర్పాటు చేశారు. హిందూపురం మార్కెట్‌కు ఉమ్మడి జిల్లా నుంచే కాకుండా రాష్ట్రంలో ఇతర జిల్లాలతో పాటు కర్నాటక, తెలంగాణ రాష్ట్రలకు చెందిన పట్టు రైతులు ప్రతి రోజూ 60 నుంచి 70 మంది పట్టు రైతులు సుమారు 5టన్నుల వరకు వారు పండించిన పంటను ఇక్కడికి వచ్చి విక్రయిస్తున్నారు. ఈ మార్కెట్ వల్ల ప్రభుత్వానికి సంవత్సరానికి రూ. 2 కోట్ల ఆదాయం వస్తోంది. వస్తున్న ఆదాయంతో ప్రభుత్వం మార్కెట్‌ను అభివృద్ధి చేస్తే దేశంలో ప్రథమ స్థానంగా నిలిచే అవకాశాలు ఉన్నాయి. అయినా అభివృద్ధికి అవసరమైన కనీస చర్యలు సైతం తీసుకోవడం లేదు. చిన్న వర్షం పడినా మార్కెట్ జలమయంగా మారుతోంది. రైతులు కంటికి రెప్పలా కాపాడి మార్కెట్‌కు తీసుకొచ్చిన పంట మొత్తం కళ్లెదుటే తడసి ముద్దయిపోతోంది. ఇలా మార్కెట్లో నష్ట పోయిన సమయంలో కూడా రైతులకు నష్ట పరిహారం ఇవ్వడం లేదు.

జలమయంగా మారుతున్న మార్కెట్

సోమవారం రాత్రి హిందూపురంలో వర్షం పడింది. వర్షం రావడంతో పట్టుగూళ్ల మార్కెట్లోకి నీరు చేరాయి. దీంతో అక్కడ రైతులు నిల్వ ఉంచిన పట్టు గూళ్ల తడిసిపోయాయి. సుమారు 2 క్వింటాళ్ల వరకు పట్టు గూళ్ల తడిసిపోయినట్లు తెలుస్తోంది. ఇరిగేషన్, మున్సిపల్, ఆర్అండ్‌బి అధికారుల నిర్లక్ష్యానికి పట్టు గూళ్ల మార్కెట్ చిన్న పాటి వర్షానికే జలమయం అవుతోంది. మార్కెట్ ప్రారంభించిన సమయంలో రోడ్డుకు ఎత్తులో ఉంది. తిరిగి ఆర్అండ్‌బి అధికారులు రోడ్డు వేసే సమయంలో రోడ్డు ఎత్తును పెంచారు. దీంతో మార్కెట్ లోతట్టు ప్రాంతంగా మారింది. ముక్కడిపేట, ఆబాద్‌పేట నుంచి వచ్చే మురుగు నీరు ఆర్‌టిసి గ్యారేజ్‌లో ఉన్నా మురుగు కాలువ ద్వారా వెళ్లాల్సి ఉంది. కాలువను చిన్నగ చేసి మూసి వేశారు. ఇక సూరప్పకుంట నుంచి కొట్నూరు చెరువుకు అనుసందానంగా ఉన్న ఇరిగేషన్ కాలువను ఎటువంటి అనుమతులు లేకుండా మున్సిపల్ అధికారులు మురుగు కాలువగా మార్చేశారు. కాలువ ద్వారా చెరువుకు చేరాల్సిన మురుగు నీరు సైతం పక్కన ఉన్న మార్కెట్‌లోకి చేరుతోంది. ఇలా వివిధ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల పట్టు గూళ్ల మార్కెట్ వర్షం వస్తే జలమయంగా మారుతోంది.

భయం భయంతో విధులు నిర్వహణ

హిందూపురం పట్టు గూళ్ల మార్కెట్ శిథిలావస్థకు చేరింది. పైకప్పు పెచ్చులలూడి కింద పడుతున్నాయి. ఈ కార్యాలయంలో సిబ్బంది నిత్యం భయం, భయంతో విధులు నిర్వహిస్తున్నారు. భవనం మరమ్మతుల సమస్యలను సెంట్రల్ శిల్క్ బోర్డు మెంబర్, రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాం. భవన నిర్మాణం నిమిత్తం అంచనాలు సిద్ధం చేసి ఇచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా నిధులు మంజూరు కాలేదు.

సురేష్, సిరికల్చర్ ఎడి.

పట్టు రైతులను ఆదుకోండి

వర్షానికి తడిసిపోయిన పట్టుగూళ్లకు సంబంధించి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. అధికారుల నిర్లక్ష్యం వల్ల పట్టుగూళ్ల మార్కెట్ లోకి వర్షపు నీరు వచ్చింది. పైకప్పు నుంచి నీరు కారి మార్కెట్ లోపల, బయట జలమయం అయింది. సుమారు 2 క్వింటాళ్ల వరకు పట్టు గూళ్ల వర్షపు నీటిలో తడసి పోయాయి. నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవడంతో పాటు వెంటనే మార్కెట్‌ను ఆధునీకరించాలి.

జయరామిరెడ్డి, పట్టు రైతు సంఘం.

దంచికొట్టిన వాన

జిల్లాలో 1278.2మిల్లీమీటర్ల వర్షపాతం
కూలిన ఇళ్లు, ప్రహరీలు, కదిరిలో 20 గొర్రెలు మృతి
ధర్మవరంలో మగ్గం గుంతల్లోకి నీరు
హిందూపురంలో పట్టుగూళ్ల మార్కెట్‌లోకి నీరు

హిందూపురంలో షాపుల ముందు నిలిచిన వర్షం నీరు

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా సోమవారం రాత్రి, మంగళవారం తెల్లవారుజామున వర్షం దంచికొట్టింది. ఈ వర్షానికి పలుచోట్ల నష్టం వాటిల్లింది. హిందూపురంలో పట్టుగూళ్ల మార్కెట్‌లోకి నీరు చేరడంతో పట్టు గూళ్లు తడిచిపోయాయి. దీంతో పట్టురైతులకు భారీనష్టం వాటిల్లింది. ధర్మవరంలో బట్టల దుకాణాల్లోకి నీరు చేరడంతో వ్యాపారులకు నష్టం వాటిల్లింది. కదిరి రూరల్ మండలంలోని మల్లయ్య గారి పల్లె తండాలో భారీ వర్షంతో ఇళ్లలోకి నీరు చేరడంతో ధాన్యం, వస్తువులు తడిసిపోయాయి. అదేవిధంగా తండాలోని నాగే నాయక్ కు చెందిన 20 గొర్రెలు వర్ష ప్రవాహంలో కొట్టుకుపోయి మృతి చెందాయి. పెనుకొండలో ప్రహరీ కారుపై పడటంతో కారు దెబ్బతింది. సోమందేపల్లి మండలంలో ఇల్లు కూలిపోయింది.

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా మంగళవారం తెల్లవారుజామునకు కురిసిన వర్షాలకు 1278.2 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. ఈ మేరకు మంగళవారం రెవిన్యూ గణాంకాల అధికారి ఒక ప్రకటన వెలువరించారు. ఇటీవల కాలంలో ఇంత వర్షం కురవడం ఇదే మొదటిసారి. జిల్లాలో అత్యధికంగా నల్లచెరువు మండలంలో 200.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. తనకల్లులో 94.5, అమడూరులో 86.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. అత్యల్పంగా తలుపులు మండలంలో 3.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. మిగతా 21 మండలాలలో ఒక మోస్తాదు వర్షం కురిసింది. వర్షానికి పలు మండలంలో చెక్ డ్యాములు, చెరువుల్లోకి నీరు చేరుతోంది. అయితే ఈ వర్షం మరో 20 రోజుల క్రితం కురిసి ఉంటే ఖరీఫ్ పంటలు సాగు చేసుకోవటానికి అవకాశం ఉండేదని రైతులు అంటున్నారు. అదును తప్పి కురిసినందున వ్యవసాయానికి పెద్దగా ఉపయోగం లేదంటున్నారు. అయితే ఈ వర్షాల వల్ల కుంటలలో ,చెక్ డాములలో నీరు చేరినందుకు వ్యవసాయ బోర్లలో నీటిమట్టం పెరిగే అవకాశాలు ఉన్నట్లు రైతులు పేర్కొంటున్నారు.

ప్రవాహానికి కొట్టుకుపోయిన గొర్రెలు

కదిరి టౌన్ : కదిరి పట్టణంతోపాటు మండల వ్యాప్తంగా సోమవారం రాత్రి కురిసిన వర్షానికి కుంటలు, చెరువులు ,వాగులు పొంగి పొర్లాయి. రూరల్ మండలంలోని మల్లయ్య గారి పల్లె తండాలో భారీ వర్షంతో ఇళ్లలోకి నీరు చేరడంతో ధాన్యం, వస్తువులు తడిసిపోయాయి. అదేవిధంగా తండాలోని నాగే నాయక్ కు చెందిన 20 గొర్రెలు వర్ష ప్రవాహంలో కొట్టుకుపోయి మృతి చెందాయి. అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి ఎగువ ప్రాంతంలో నీరు గ్రామంలోని చిన్న కాలువ ప్రవహించింది. గ్రామస్తులు రాక పోకలు సాగించడం కోసం గత ప్రభుత్వంలో కాలువ పై కల్వర్టు నిర్మించారు .ఈ కల్వర్టు చిన్నది కావడం నీటి ప్రవాహం అధికమై ఇళ్లలోకి చేరినట్లు గ్రామస్తులు తెలిపారు . ఈ వరద ప్రవాహానికి ఇంటి ఆరుబయట ఏర్పాటు చేసుకున్న గొర్రెల పాకాలోకి వరద నీరు ప్రవేశించి ఆ ప్రవాహ ఉధృతికి తనకు చెందిన 20 గొర్రెలు నీటిలో కొట్టుకుపోయి మృతిచెందినట్లు బాధితుడు వాపోయారు. స్థానిక ఎమ్మెల్యే, అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరాడు.

వర్షానికి కుప్పకూలిన ఇల్లు, ప్రహరీ

సోమందేపల్లి : మండల కేంద్రంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఇళ్లు, ప్రహరీలు కూలిపోయాయి. మండల కేంద్రంలోని గీతా నగర్ లో నివాసముంటున్న గంగాధర్ ఇల్లు అధిక వర్షానికి ఇంటి పైకప్పు కూలిపోయిందిజ ఇంటిలో ఉన్న బీరువా, ఆహార ధాన్యాలు, బట్టలు పైకప్పు కింద పడిపోయాయని బాధితుడు తెలిపాడు. ప్రస్తుత పరిస్థితిలో కుప్పకూలిన ఇల్లును బాగు చేయించుకునే ఆర్థిక స్థోమత తనకు లేదనిప్రభుత్వం నుంచి ఏదైనా సహాయ సహకారాలు అందించాలని కోరాడుజ ఈ మేరకు మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిటి గౌరీశంకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఇదిలా ఉండగా తాసిల్దార్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన ప్రహరీ వర్షానికి కూలిపోయింది.

కారుపై కూలిన ప్రహరీ

పెనుకొండ : పెనుకొండ పట్టణంలో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి ప్రహరీ కూలి కారుపై పడింది. జనసేన పట్టణ అధ్యక్షుడు లోకేష్‌కు చెందిన షిఫ్ట్ డిజైర్ కారు స్థానిక ప్రభుత్వాసుపత్రి ఎదురుగా ఉన్న ఓ భవనం పక్కన నిలిపాడు. సోమవారం రాత్రి వర్షం భారీగా కురవడంతో భవనం గోడ కూలి కారుపై పడింది. దీంతో కారు దెబ్బతింది. తనకు రెండు లక్షల రూపాయల వరకు నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు.

పెనుకొండ డివిజన్లో మోస్తారు వర్షపాతం : పెనుకొండ డివిజన్‌లో పలు మండలాల్లో సోమవారం రాత్రి వర్షం కురిసింది. అత్యధికంగా హిందూపురంలో 74.6 మిల్లీమీటర్లు, అత్యల్పంగా మడకశిర మండలంలో 9.8మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రొద్దం-25.4. మడకశిర - 9.8, అగళి - 10.6, పరిగి - 45.2, పెనుకొండ - 57.0, సోమందేపల్లి - 50.4, హిందూపురం - 74.6, లేపాక్షి - 37.2, చిలమత్తూరు -32.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

రోడ్డులో రోడ్డుపై నిలిచిన వర్షపునీరు

కదిరిలో నీటిప్రవాహానికి మృతిచెందిన గొర్రెలు

జలమయమైన లోతట్టుప్రాంతాలు

హిందూపురం : మంగళవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి పలు ప్రాంతాలతో పాటు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి వర్షపునీరు చేరాయి. ముఖ్యంగా అహ్మద్ నగర్, బాలాజీనగర్, ఎన్టీఆర్ కాలనీ, ముక్కిడిపేట, టీచర్స్ కాలనీ, మేళాపురం తదితర ప్రాంతాలన్నీ జలమయం కావడంతో ఆయా ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీప్తి స్కూల్ గ్రౌండ్ మడుగులా తలపించింది. ముక్కడిపేటలో గౌసియా మసీదు ఎదురుగా ఉన్నా సందులో రోడ్డు కొట్టుకు పోయింది. మురుగు కాలువలోని నీళ్ల ఇళ్లలోకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బసవన పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఆవరణంలో వర్షపు చేరడంతో ప్రహరీ కూలిపోయింది.

ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు

ధర్మవరం టౌన్ : ధర్మవరంలో మంగళవారం తెల్లవారుజామన భారీ వర్షం కురిసింది. ఈ వర్షం కొందరికి మోదం మరికొందరికి భేదంగా మారింది. చాలా రోజుల తరువాత ధర్మవరం, చుట్టు ప్రక్కల ప్రాంతాలలోభారీ వర్షం కురవడంతో రైతుల్లో ఆనందం వెల్లువిరిసింది. రోడ్లన్నీ జలమయమై రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఎల్పీ సర్కిల్లోని వ్యాపారి సుధాకర్ నిర్వహిస్తున్న బట్టల దుకాణంలో వర్షపు నీరు చేరి పట్టుచీరలతోపాటు వివిధ రకాల చీరలు, ఇంటికి అమర్చిన పీఓపీ కూడా చీలి పైకప్పు కిందకు పడిపోయింది. దీంతో దాదాపు రూ.3లక్షల దాకా నష్టపోయినట్లు బాధితుడు తెలిపారు. అదే విదంగా జగ్జీవన్‌రాం నగర్ విజయ్ కుమార్ తో పాటు మరో నలుగురి ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో ఇంటిలో ఉన్న వస్తువులు. సరుకులు తడిసి ముద్దయ్యాయి. దీంతో దాదాపు రూ.1 లక్షకు పైగా నష్టం వాటిల్లిందని ఆ ప్రాంతవాసులు తెలిపారు. డ్రైనేజీలు నిండి పొంగిపొర్లడంతో మూడు నుంచి నాలుగు అడుగుల ఎత్తున నీరు ప్రవహించడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పార్థసారథి నగర్, పీఆర్, శ్రీదేవిహాల్, శివానగర్ తదితర ప్రాంతాలలో మగ్గం గుంతల్లోకి నీరు చేరాయి.

ధర్మవరంలో ఇంటిలోకి చేరిన వర్షపునీరు

ధర్మవరంలో అత్యధిక వర్షపాతం నమోదు : మంగళవారం ఉదయం ధర్మవరం డివిజన్‌లో కురిసిన వర్షానికి భారీ వర్షపాతం నమోదు అయినట్లు ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ధర్మవరంలో 62.4 మిల్లీమీటర్లు, కనగానపల్లిలో 4.6, చెన్నై కొత్తపల్లిలో 42.2, రామగిరిలో 46.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని అన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి - గాండ్లపెంట

మండల పరిధిలోని జి. పెద్ద తండా పంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామ సర్పంచి శాంతమ్మ కోరారు. ఈ మేరకు ఆమె మంగళవారం స్థానిక ఎంపీడీవో కె.రామానాయక్‌ను కలిసి పంచాయతీలో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తమ పంచాయతీలోని కల్లుబాయి తండాలో కల్వర్లు ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా గాజులవారిపల్లి జి పెద్ద తండా దారిలో కల్వర్టు ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యను గతంలో కూడా చాలాసార్లు అధికారులు తెలిపిన ప్రయోజనం కన్పించలేదన్నారు. ఇప్పటికైనా పరిష్కరించాలని కోరారు. అదే విధంగా తమ పంచాయతీలో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

విద్యుత్ లైన్ మార్చాలని వినతి

కొత్తచెరువు : కొత్త చెరువులోనే బీసీ కాలనీలో మీదుగా వెళ్లిన 33 కెవి మెయిన్ విద్యుత్ లైన్‌ను మార్పించాలని టిడిపి టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డిని కోరారు. గతంలో ఈ విద్యుత్తు లైను కాలనీలోనే ఇళ్ల పైన , బిసి హాస్టల్ పైభాగాన వెళ్లాయన్నారు. వర్షాకాలం లో గాలులు వీచినప్పుడు ఆ వైర్లు తెగి కింద పడే ప్రమాదం ఉందన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ఈ విద్యుత్ లైన్‌ను మార్చేలా విద్యుత్తు ఉన్నత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

జాతీయ పతాకం ప్రదర్శన

ప్రజాశక్తి - మడకశిర రూరల్

మండల పరిధిలోని జిలేడుగుంటప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులచే 78 అడుగుల జాతీయ పతాకం ట్రయల్ ర్యాలీని మంగళవారం నిర్వహించారు. జిల్లేడు గుంట గ్రామంలో ప్రధానోపాధ్యాయులు భూతన్న, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్ పర్సన్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధారాణి, సునీత, లలితమ్మ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నీలకంఠాపురం శ్రీరామిరెడ్డి వర్ధంతి

ప్రజాశక్తి - మడకశిర రూరల్

మండల పరిధిలోని నీలకంఠాపురం గ్రామంలో స్వాతంత్ర సమరయోధులు శ్రీరామిరెడ్డి 31వ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నీలకంఠాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు నీలకంఠాపురం శ్రీరామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వయనాడ్ బాధితులకు నిధి సేకరణ

ప్రజాశక్తి- అమడగూరు

కేరళ వరద బాధితుల కోసం మండల కేంద్రంలో మంగళవారం నిధి సేకరణ చేపట్టారు. అందులో భాగంగా సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, సిఐటియు మండల కన్వీనర్ కేశవ, కో కన్వీనర్ బాబయ్య, మాబాషా, ఒడిసి మండల కన్వీనర్ కుళ్లాయప్ప, ప్రాజెక్టు కార్యదర్శి రంగమ్మ, సెక్టార్ లీడర్లు సరళ, రమాదేవి, సరస్వతి,తదితరులు నిధి సేకరణలో పాల్గొని విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ కేరళ వరద బాధితుల కోసం మండల కేంద్రంలోని పీర్ల చావడి నుండి బస్టాండ్ కూడలి తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిధి సేకరించామన్నారు. వచ్చిన విరాళ మొత్తాన్ని కేరళ సహాయ నిధికి సిఐటియు అంగనవాడి యూనియన్ నుండి పంపుతున్నామన్నారు.

నేడు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి - కదిరి అర్బన్

కదిరి - రాయచోటి రోడ్డు నిర్మాణ పనులకు గాండ్లపెంట మండల పరిధిలోని కమతం పల్లి వద్ద స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ బుధవారం భూమి పూజచేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు, అన్ని అనుబంధ విభాగాల నాయకులు పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది కోరారు.

సాఫీగా మండల మీట్

ప్రజాశక్తి - నల్లచెరువు

మండల కేంద్రంలో ఎంపిపి రమణారెడ్డి అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖ అధికారులు పాల్గొని తమ శాఖల పరిధిలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

కెజిబివి పరిశీలన

ప్రజాశక్తి - రొద్దం

రొద్దం కస్తూరిబా గురుకుల బాలికల పాఠశాలను న్యాయమూర్తులు మంగళవారం పరిశీలించారు. పెనుకొండ మండల న్యాయ సేవా సమితి చైర్మన్ వాసుదేవన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బుజ్జప్ప స్థానిక కెజిబివిని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో లీగల్ లిటరసీ క్యాంప్ ఏర్పాటు చేసి విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఏవైనా సమస్యలు ఉంటే మండల న్యాయ సేవ సమితికి విన్నవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపల్ నాగరత్నమ్మ,ఉపాధ్యాయులు, రొద్దం ఎస్ఐ వలీబాషా, విద్యార్థులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

సిఐకి సన్మానం

ప్రజాశక్తి - గోరంట్ల

ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సిఐ శేఖర్‌ను ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భక్తవత్సలం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకే అందజేసి సన్మానించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రఘునాథ్ రెడ్డి, ఆజాద్, బాల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పుడా పదవి కోసం ఆశావహుల ప్రయత్నాలు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

నామినేటెడ్ పదవులు భర్తీ చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తున్న నేపథ్యంలో పలువురు టిడిపి నాయకులు అమరావతికి బయలుదేరి వెళ్లారు. పుట్టపర్తి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పుడా) పదవి కోసం పలువురు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మున్సిపాలిటీ పరిధి వరకు ఉన్న పుడా సంస్థ పరిధి ఇప్పుడు నియోజకవర్గ స్థాయికి చేరింది. క్యాబినెట్ ర్యాంక్ గల ఈ పదవిని దక్కించుకోవడానికి అధిష్టానానికి మొరపెట్టుకుంటున్నారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చెంనాయుడు నుంచి పార్టీ ప్రధాన కార్యదర్శి మంత్రి లోకేష్ వరకు బయోడేటాలు సమర్పించుకుంటున్నారు. కష్ట కాలంలో కూడా పార్టీకి సేవలు అందించామని అధిష్టానం వద్ద మొరపెట్టుకుంటున్నారు. పదవి ఆశిస్తున్న వారిలో పట్టణ టిడిపి అధ్యక్షులు రామాంజనేయులు ,తెలుగు యువత నాయకులు రామ్ లక్ష్మణులు, మాజీ పూడా చైర్మన్ కడియాల సుధాకర్ ,రాష్ట్ర టిడిపి మైనార్టీ విభాగం

అమరావతికి తరలిన తెలుగు తమ్ముళ్లు

కార్యదర్శి మహమ్మద్ రఫీ, పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ , చింతా దామోదర్ తదితరులు ఉన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే సముచిత స్థానం కల్పిస్తామని నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హామీ ఇచ్చారని వారు గుర్తు చేస్తున్నారు. ఇప్పటికే పలువురు అమరావతికి చేరుకుని పావులు కదుపుతున్నట్లు సమాచారం. అయితే స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సిఫార్సు చేసిన వారికి నామినేటెడ్ పదవి దక్కుతుందని నాయకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పుడా చైర్మన్ పదవి ఎవరికి వరిస్తుందో వేచి చూడాల్సిందే.

పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీసు

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండల కేంద్రంలో రెండు రోజులుగా జరుగుతున్న సర్పంచుల శిక్షణకు హాజరుకాని మండ్లి పంచాయతీ కార్యదర్శికి డిఎల్‌డిఒ శివారెడ్డి షోకాజు నోటీసు జారీ చేశారు. శిక్షణ కేంద్రాన్ని మంగళవారం పర్యవేక్షించిన డిఎల్‌డిఒ రెండు రోజులుగా శిక్షణ తరగతులకు హాజరుకాని మండ్లి పంచాయతీ కార్యదర్శికి నోటీసులు జారీ చేయాలని ఏవో మురళినిఆదేశించారు. ప్రభుత్వం పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను సర్పంచులు కార్యదర్శులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రామాంజనేయులు, సాయి ప్రసాద్, సావిత్రి, శైలజ, కృష్ణ ప్రసాద్, రమేష్ బాబు, పరిపూర్ణాచారి, గౌతమి, మల్లికార్జున, సర్పంచులు గంగాదేవి, గిరిజమ్మ, లలితమ్మ, సోమశేఖర్, రామాంజనేయులు, కిష్టప్ప, అంజి నాయక్, మమత, పరంధామ, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కదిరిలో రేషన్ బియ్యం అక్రమ రవాణా

చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

ప్రతి నెలా ఒకటో తారీకు వచ్చిందా రేషన్ బియ్యం అక్రమ సరఫరా, జీరో వ్యాపారానికి స్వార్థపరులు తెరలేపుతారు. దోచుకున్న వాడికి దోచుకున్నంత అన్న చందాన రేషన్ బియ్యం అక్రమ రవాణా దందా కొనసాగుతోంది. జీరో వ్యాపారులకు రేషన్ బియ్యం కల్పతరువులా మారింది. పేదల బియ్యం పెద్దల జేబులు నింపడానికి కొంతమంది అధికారులు కూడా సహకరిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వారానికి మూడు నాలుగు లారీల్లో రేషన్‌బియ్యాన్ని రాష్ట్రాలు దాటిస్తున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణ పరిధిలో వందల బస్తాలు గతంలో పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. అయినప్పటికీ జీరో వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవడంతో అధికారులు ఉదాసీనతగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రేషన్‌బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

పంచాయతీల అభివృద్ధికి కృషి చేయండి

చెత్తతో సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

ప్రజాశక్తి - కొత్తచెరువు

సర్పంచులు, గ్రామ కార్యదర్శులు ఆయా పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి విజయ్ కుమార్ రెడ్డి సూచించారు. మూడు రోజుల శిక్షణ తరగతుల్లో భాగంగా మంగళవారం కొత్తచెరువులోని చెత్తతో సంపద కేంద్రాన్ని వారు పరిశీలించి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పొడి చెత్త తడి చెత్తను సేకరించి ఈ కేంద్రాలకు తరలించి సేంద్రీయ ఎరువులను తయారుచేసి ఆర్థిక అభివృద్ధికి తమ వంతు కషి చేయాలని కోరారు ఎప్పటికప్పుడు పంచాయతీల్లో పన్నులను వసూలు చేసి అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం తాగునీటి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బారన్ సాహెబ్, సూపరింటెండెంట్ మహబూబ్ వలి, మేజర్ పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి సురేందర్ రెడ్డి, కార్యదర్శులు శ్రావణ్, గంగాధర్ రెడ్డి, సుధాకర్, సర్పంచులు రాధా నాగరాజు, అలివేలమ్మ, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్: పంచాయతీ కార్యదర్శుల సహకారంతో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత సర్పంచులదేనని పుట్టపర్తి ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి మండల పరిధిలోని కప్పల బండలోని చెత్తతో సందప సృష్టి కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పుట్టపర్తి ఎంపీపీ రమణారెడ్డి, ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి, ఈవోఆర్డీ అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడారు. మండలంలోని సర్పంచులు, కార్యదర్శులు గ్రామపంచాయతీలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. సిబ్బంది ద్వారా ప్రతి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి తడి చెత్తను పొడి చెత్తను ఇళ్ల దగ్గరే వేరుచేసి షెడ్డు దగ్గరకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రతి పంచాయతీలో చెత్తతో సంపద సృష్టి కేంద్రం లో వర్మీ కంపోస్ట్ తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వీటిని అన్నింటిని పంచాయతీ సర్పంచులు కార్యదర్శులు పర్యవేక్షించి పనులు సక్రమంగా జరిగే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై గుంతలు పూడ్చాలంటూ ఆందోళన

గుంతల రోడ్డుపై ఆందోళన చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - మడకశిర

పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ఉన్న గుంతల రోడ్లను పూడ్చాలంటూ సిపిఎం, సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళనకు దిగారు. ఈసందర్భంగా సిపిఎం రామాంజినేయులు, సిపిఐ ఆర్‌జి. పవిత్ర మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దళిత వాడలను సందర్శించడం హర్షించదగ్గ విషయమన్నారు. అయితే దళిత వాడలలో నెలకొన్న సమస్యలను మాత్రం గాలికి వదిలేశారని కేవలం ఫోటోలకు ఫోజులిచ్చి వెళ్ళారని విమర్శించారు. రోడ్లపై ఉన్న గుంతల వల్ల ప్రమాదాలు జరిగి వికలాంగులు అయ్యారని అన్నారు. రోడ్లపై ఉన్న గుంతలు ప్రజా ప్రతినిధులకు కనపడకపోవడం విచారకరమన్నారు. ఇకనైనా ప్రచార ఆర్భాటాలను వదిలి ఈ గుంతలను పూడ్పించడానికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం , సిపిఐ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఒ

ప్రజాశక్తి - గుడిబండ

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు తప్పవని ఐసిడిఎస్ సిడిపిఒ పద్మావతి అన్నారు. మండల పరిధిలోని జమ్మల బండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్డీటీ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలికలను చదివిద్దాం బాలికలను రక్షిద్దాం అనే కార్యక్రమాన్ని ఆర్డీటీ మహిళ విభాగం టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఒ పద్మావతి, ఆర్డీటీ మడకశిర రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున, మండల విద్యాధికారి రవిచంద్ర కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానసిక, శారీరక, ఒత్తిళ్లకు గురై ప్రసవ సమయంలో తల్లి, బిడ్డ ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత వివాహానికి ప్రయత్నాలు చేయడం ఉత్తమమని ఆమె తెలిపారు. అలా కాకుండా బాల్యవివాహాలు చేయడానికి చూస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్యవివాహాలు చేసుకున్నా, అందుకు సహకరించిన అలాంటి వారిపై కేసు నమోదు చేయడంతో పాటు రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని ఆమె చెప్పారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తే వెంటనే 1098, 100, 112 టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కమలమ్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్, అంగన్వాడీ కార్యకర్తలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతమైన పాలనకు నాంది పలుకుదాం

ప్రజాశక్తి - పరిగి

మండలంలో సమర్థవంతమైన పాలన ప్రజలకు అందించేందుకు కలిసికట్టుగా పని చేద్దామని ఎంపీడీవో సరస్వతి తెలిపారు. నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన సరస్వతికి మండల టిడిపి నాయకులు బొకే ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల తర్వాత కూడా తనను నమ్మి మండలానికి ఎంపీడీవోగా తీసుకున్న మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోవిందరెడ్డి, మాజీ జడ్పిటిసి సూర్యనారాయణ, నంజుండప్ప, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, మాజీ సర్పంచులు నారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తెలుగు యువత నాయకులు ప్రవీణ్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు డిఎస్‌ఎల్ శ్రీనివాసులు, హనుమయ్య, వడ్డెర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలన

ప్రజాశక్తి - మడకశిర

మండల పరిధిలో కదిరేపల్లి , ఉగ్రేపల్లి గ్రామాలలో సాగు చేసిన వేరుశనగ, కంది, రాగి మొక్కజొన్న పంటలను ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామసుబ్బయ్య, సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణ మీనన్ మంగళవారం పరిశీలించారు. ప్రస్తుతం వేరుశనగ పంట ఊడలు దిగే దశలో ఉందని చెప్పారు. ఇసుక నేలలో సాగు చేసిన వేరుశనగను వేరు పురుగు ఆశించి మొక్కలు చనిపోతున్నాయని అన్నారు. వీటి నివారణకు వాడాల్సిన మందులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఒ తిమ్మప్ప, రైతు సేవా కేంద్రం సిబ్బంది ఆయెషా తదితరులు పాల్గొన్నారు.

టీవీ - 5 కెమెరామెన్ కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత

ప్రజాశక్తి -మడకశిర

మృతదేహం వద్ద ఎమ్మెల్యే నివాళి

అనంతపురం టీవీ-5 కెమెరామెన్ చంద్రశేఖర్ సోమవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మృతుని కుటుంబానికి చేయూతను అందించారు. మంగళవారం చంద్రశేఖర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబానికి తనవంతుగా రూ. 50వేలను అందజేశారు.

21న విద్యార్థులకు పరుగు పందెం పోటీలు

కొత్తచెరువు : జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 21న స్థానికప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో విద్యార్థులకు ఆత్మీయ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరుగు పందెం పోటీలను నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ జయచంద్రారెడ్డి తెలిపారు. కొత్తచెరువు, పుట్టపర్తి, బుక్కపట్నం మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల్లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అండర్ - 14, అండర్ - 17 విభాగాల్లో 100, 200 మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ పోటీల నిర్వహణకు కన్వీనర్‌గా బండ్లపల్లి హెచ్‌ఎం వెంకటరమణ, కో కన్వీనర్‌గా నాగరాజు, లక్ష్మీనారాయణ ను నియమించడం జరిగిందన్నారు. ప్రతి పాఠశాల నుండి బాలికల విభాగంలో గరిష్టంగా 8 మంది, బాలుర విభాగంలో 8 మంది చొప్పున ఒక్కొక్క పాఠశాల నుండి 16 మంది విద్యార్థులు మాత్రమే పాల్గొనాలన్నారు. మరిన్ని వివరాలకు 9550818817 నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

నేరాలు ఘోరాలు

విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి

ప్రజాశక్తి - గోరంట్ల

పట్టణంలో శివాలయం కాలనీలో మంగళవారం విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతిచెందాడు. హిందూపురంలోని మేళపురానికి చెందిన గౌస్ పీరా(23) నాలుగేళ్లుగా మరు మగ్గాలను విప్పడం బిగించడం వృత్తి గా చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం అర్ధరాత్రి సమయంలో గోరంట్ల పట్టణంలో శివాలయం కాలనీలో కట్టా రామచంద్ర ఫ్యాక్టరీ లో మరు మగ్గం బిగిస్తున్న సమయంలో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి తండ్రి సయ్యద్ మహమ్మద్ పీరా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శేఖర్ తెలిపారు.

గంజాయి విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ధర్మవరం సెబ్ పరిధిలో ఎవరైనా అక్రమమద్యం, గంజాయి, నాటుసారాలాంటి వాటిని క్రయవిక్రయాలు జరిపితే చర్యలు తప్పవని డిప్యూటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో విజయశేఖర్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ధర్మవరం సెబ్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం సెబ్ సిఐ గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సెబ్ కార్యాలయం తనిఖీ

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి పట్టణంలోని సెబ్ స్టేషన్‌ను డిప్యూటీ కమిషనర్ విజయ్ శేఖర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశమయ్యారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని సూచించారు. మద్యం సరఫరా అయ్యే మార్గాలలో రూట్ వాచ్ చేయాలన్నారు. విధుల్లో అలసత్వం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగేంద్రమ్మ, ఎస్ఐ అహ్మద్ అలీబాషా, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల బస్సులు తనిఖీ

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలో మంగళవారం ప్రైవేటు స్కూల్ బస్సులను మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్ రాణి తనిఖీచేశారు. ఈ మేరకు నిబంధనలు ఉల్లంఘించిన 3 బస్సుల నిర్వాహకులపై కేసులు రాశారు.

కదిరి అర్బన్ : పలు పాఠశాలల బస్సులను మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వివిధ పాఠశాలల బస్సుల కండిషన్‌ను పరిశీలించారు. 9 వాహనాలకు కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.3 వాహనాల డ్రైవర్లకు లైసెన్స్ లేనివి, రెండు వాహనాలు టాక్స్ కట్టని వాహనాలకు రూ. 75వేలు అపరాధ రుసుము వేసినట్లు ఎంవిఐ వరప్రసాద్ తెలిపారు. పాఠశాల బస్సులు కండిషన్ లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంవిఐ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : రవాణాశాఖ అధికారి కరుణాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో రవాణా శాఖ అధికారులు పట్టణంలో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిబంధనలు పాటించని వాహనాలకు సంబందించి 15 కేసులు నమోదు చేసి రూ. 1.13 లక్షలు జరిమానా విధించినట్లు రవాణా శాఖ అధికారి కరుణాసాగర్ రెడ్డి తెలిపారు.

పేకాట జూదరులు అరెస్టు

ప్రజాశక్తి:- చిలమత్తూరు

చిలమత్తూరు శివారు లోని డీవీ అండ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో పేకాట ఆడుతున్న 11 మందిని అరెస్టు చేసినట్లు రూరల్ సిఐ జనార్ధన్ తెలిపారు. వారి వద్ద ఉన్న 50,150ల నగదు, 7 ద్విచక్రవాహనాలు, 10 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. మరో ఇద్దరు పరారీలో ఉండగా వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లేపాక్షి ఎస్ఐ గోపి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో చేనేత కార్మికుడు మృతి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలోని శివరాంనగర్లో నివాసముంటున్న ఓలేటి రమేష్‌నాయుడు(44) అనే చేనేత కార్మికుడు మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందాడు. రమేష్‌నాయుడుకి ఉన్నపలంగా ఛాతిలో నొప్పిరావడంతో వెంటనే స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడని కుటుంబసభ్యులు తెలిపారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - లేపాక్షి

ఖరీఫ్‌లో పంటసాగు చేసిన ప్రతి రైతు ఈపంట నమోదు చేయించుకోవాలని ఎఒ శ్రీలత, తహశీల్దార్ సౌజన్యలక్ష్మి తెలిపారు. మంగళవారం స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయంలో రైతు సేవ సిబ్బందికి, వీఆర్వోలకు మరియు విలేజ్ సర్వేయర్లకు ఈ పంట నమోదుపై అవగాహన కల్పించారు. సెప్టెంబర్ 15వ తేదీ లోపల పంట నమోదు పూర్తి చేసి రైతులతో ఈ కేవైసీ ప్రక్రియ కూడా పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ గణాంక అధికారి వల్లినాథ్, ఆర్ఐ ప్రమీల, ఉద్యానవన విస్తరణ అధికారి లక్ష్మీనారాయణ, ఎఇఒ పుష్పలత, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ చైర్మన్‌గా బికె. పార్థసారథి

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్

కేంద్ర ప్రభుత్వ గ్రామీణా అభివృద్ధి శాఖ (దిశా డివిజన్) వారు ప్రతి జిల్లాలో జిల్లా అభివృద్ధి, సమన్వయ,పర్యవేక్షణ కమిటీ చైర్మన్లను నియమించారు. ఇందులో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ చైర్మన్‌గా హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె. పార్థసారథిని నియమించారు. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలను, వివిధ పథకాలను సరైన సమయంలో పూర్తి చేయడం చేయడం, తదితర అంశాలను జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ చైర్మన్ నిర్వర్తిస్తారు.

ఆశాలతో వెట్టిచాకిరీ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ఆశ వర్కర్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వెట్టిచాకిరీ చేయిస్తున్నారని ఆశ వర్కర్ల యూనియన్, సిఐటియు జిల్లా గౌరవాధ్యక్షులు సాంబశివ విమర్శించారు. ఈ మేరకు ఆయన మంగళవారం పుట్టపర్తిలో విలేకరులతో మాట్లాడుతూ నల్లమాడ మండలం గోపేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటరులో కాలం చెల్లిన మందులను కాల్చివేసి, మందు సీసాలను రాళ్లతో పగులకొట్టించే పనులను ఆశాలతో చేయించడం దారుణమన్నారు. రోగులు ఆరోగ్య కేంద్రాలకు వచ్చినప్పుడు వారికి సరిగా మందులు అందజేయకపోవడంతో వాటిని నిలువలు పెరిగిపోయి, తయారైన తారీకు దాటిపోతున్నాయన్నారు.

లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి

ప్రజాశక్తి - బుక్కపట్నం

నూతనంగా ఎన్నికైన ఫీల్డ్ అసిస్టెంట్లు తమ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు తమ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసి ప్రతి కూలికి 300 రూపాయలు వచ్చే విధంగా ప్రణాళికలు చేసుకోవాలని తెలిపారు. హార్టికల్చర్, హౌసింగ్ మ్యాప్, ఉపాధి హామీ పథకంలో లేబర్ టార్గెట్ పూర్తి అయ్యేవిధంగా పనులు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ ఈశ్వరయ్య, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ కార్యదర్శుల మండల కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి - నల్లమాడ

మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీని మంగళవారం ఏర్పాటు చేశారు. గ్రామ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ అధ్యక్షతన స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశ భవనంలో సమావేశం ఏర్పాటు చేశారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా వి. జనార్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులుగా బి.సూర్య చంద్రారెడ్డి,ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులుచ ప్రధాన కార్యదర్శిగా సందీప్, కోశాధికారిగా నిర్మలమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.